
ఆ రోజు ఉదయం ఆఫీసుకి వెళ్లగానే ముకుందం ఎదురయ్యి "నీ కో కొత్త విషయం చెప్పాలి" అన్నాడు. చెవిలో నెమ్మదిగా చెప్పాడు — "మన ఆఫీసు త్వరలో కంప్యూటరైజ్ కాబోతోంది."

"అయితే గుడ్ న్యూస్ కదా! నెమ్మదిగా చెబుతావే!" అన్నాను నేను.

"చాల్లే. అది వస్తే పని పెరిగి కంప్యూటర్ తప్పా, లేక నేను తప్పా అని చెక్ చేసుకోవాలి! ఇప్పు డేదో అంకెలు అటు ఇటు వేసి టాలీ చేస్తున్నా" అన్నాడు ముకుందం.



## బాలీవుడ్ బాణీ

### జుట్టు మార్పిడి



తోటి హీరోలతో పోలిస్తే తానే మాత్రం తక్కువ తినలేదని సన్నీడియోల్, ఇటీవల అమెరికా దాకా వెళ్లి హెయిర్‌స్టైల్ మార్చుకున్నా, ఆయన నటించిన 'అంగరక్షక్' ఆశించిన ఫలితాన్నివ్వలేదు. జనాన్ని మెప్పించడానికి ప్రస్తుతం ఏకైక మార్గంగా ముందు కనిపించే బట్టతలను కప్పేందుకు జుట్టు మార్పిడి ఆపరేషన్ చేయించుకోవాలనే నిర్ణయానికి డింపుల్ ప్రియుడు వచ్చాడు. ఈ మధ్య జుట్టు మార్పిడి బాలీవుడ్‌లో ఫ్యాషన్‌గా మారింది. జాకీ షరాఫ్, అనూ మాలిక్‌లు ఈ తరహా ఆపరేషన్లు చేయించుకున్నారు.

మసూద్ అన్సారి

●●●●●●●

మా ఆఫీసులో ముకుందం ఎకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. ఎప్పుడూ 'ట్రయల్ బాలెన్స్'లో వెయ్యి రూపాయలు తేడా చూపిస్తాడని, ఫిగర్ వర్క్ సరిగా చెయ్యడని సెక్షన్ హెడ్ శేషగిరి ఫిర్యాదు.

లంచ్‌లో శేషగిరి నా దగ్గరికి వచ్చి "అయిపోయింది. ముకుందం దొరుకుతాడు. కంప్యూటర్ వస్తోందిగా! అందులోంచి అన్ని విషయాలు ఖచ్చితంగా వస్తాయి."

గవర్నమెంటు ఆఫీసుల్లో పనులు సరిగా జరగవు.

ఇక్కడ ఫైళ్లకి జడత్వం ఎక్కువ. అందుకేగా ఈ మధ్య పాములు పుట్టల్లో ఉండడం మానేసి ఫైళ్ల మధ్యలో ఉంటున్నాయి — 'పుట్టకన్నా ఫైల్ భద్రం' అని. 'గవర్నమెంట్ ఆఫీసుల్లో ఫైల్స్ ఎవరూ ముట్టుకోరుగా! ఈ కంప్యూటర్‌ని ఎలా ఉపయోగించుకుంటారో చూద్దాం' అనుకున్నా.

సాయంత్రం టైపిస్ట్ కనిపించి "సుఖపడతానండి! కంప్యూటర్ వస్తోందిగా! హాయిగా టైపు పనులు కంప్యూటర్ మీద చేసుకోవచ్చు. డొక్కు హోల్డా మిషన్ మీద కొట్టలేక ఛస్తున్నా. చేతులు నొప్పి పుట్టి బ్రూఫిన్ బిళ్లల ఖర్చు పెరుగుతోంది! 'గాద్రేజ్' కొనమని ఎన్నిసార్లు చెప్పానో."

"పొదుపు కదా!" అన్నాను నేను.

"అవును ఇక్కడే పొదుపు. మిగిలిన విషయాల్లో ఉండదు. కూలర్ పాడయి రెండేళ్లు అయింది. ఇప్పటిదాకా రిపేరు చేయించలేదు. ఇంకా బిల్లు గురించి వెతుకుతున్నారు. అదేమిటో?" అంది విసుగ్గా సీమ.

"శేషగిరిని వెళ్లి అడగకూడదూ" అన్నా నవ్వుతూ.

"చాల్లెండి! గారపళ్లు, దగ్గరికి వెడితే స్నానమే."

అందరూ తలోరకంగా ఊహించుకుంటున్నారు కంప్యూటర్ గురించి. ఎదురుచూసిన ఆ (అ) శుభదినం వచ్చింది.

ఇంజనీర్ వచ్చి కంప్యూటర్ ఇన్‌స్టాల్ చేశాడు. శేషగిరి స్విచ్చాన్ చేద్దామని చిన్నపిల్లాడిలా సంబరపడుతున్నాడు. స్విచాన్ చేశాడు. కంప్యూటర్ స్క్రీన్ మీద ఏమీ రాలేదు.

"ఇక్కడ ఎవరిదో ఐరన్ లెగ్ ఉంది" అన్నాడు యుడిసి కూర్మావతారం. 'ఐరన్ లెగ్' మాట వాడికి అవసరం ఉన్నా, లేకపోయినా వాడతాడు. శేషగిరి గుర్రుగా చూశాడు. "ఒరే కూర్మం! నీకు ఇంక్రిమెంట్ కట్" అని మనసులో అనుకున్నాను నేను.

అప్పుడు అర్థం అయింది స్క్రీన్ కనెక్షన్ ఇవ్వలేదని.

కంప్యూటర్ మీద పని ప్రారంభం అయింది. కంప్యూటర్‌లో ముకుందం డాటా ఎంటర్ చేస్తున్నాడు.

ఒక రోజు...

శేషగిరి వచ్చి కంప్యూటర్ కాగితాలు, మామూలు కాగితాలతో పోల్చి "ఇదేమిటి ఇదివరకు తేడా వెయ్యి రూపాయలు ఉండేది! ఇప్పుడు రెండు వేలకి పెరిగింది. కంప్యూటర్ వల్ల తప్పులు తగ్గాలి కదా!" అన్నాడు.

"తప్పులు తగ్గవండి. పని పెరుగుతుంది" అన్నాడు ముకుందం విసుక్కుంటూ. అతను రోజూ ఇంటికి చేరేసరికి పది అవుతోంది.

ఆ రోజు శేషగిరి సెలవు పెట్టాడు.

మా సెక్షన్‌లో పండగ! సేల్స్ శర్మ గేమ్స్ ఫ్లాపీ తెచ్చాడు. గేమ్స్ కాపీ చేశాడు. అంతే! అందరం అక్కడ కూర్చొని గేమ్స్ ఆడుతూ కాలక్షేపం చేశాము.

రెండు రోజులు పోయాక శేషగిరి వచ్చాడు.

కంప్యూటర్‌లో నుండి ఎకౌంట్స్ ఏమీ రాలేదు.

ఏదో మెసేజ్ వస్తోంది. ఎవరికీ తెలియదు కాబట్టి హార్డ్‌వేర్ ఇంజనీర్‌ని పిలిచారు. అతను అన్నీ పరీక్షించి 'హార్డ్‌వేర్ బాగుంది — సాఫ్ట్‌వేర్ చెక్ చేసుకోండి' అని 'టై' సర్దుకుని, వెళ్లేటప్పుడు ఒక వెర్రి లుక్ ఒకటి సీమకేసి వేసి మరీ పోయాడు.

"ఈ హార్డ్‌వేర్, స్టాఫ్టవేర్ గొడవ ఏమిటిరా బాబూ!" అంటూ శేషగిరి తల పట్టుకున్నాడు శత్రువు సినిమాలో కోట శ్రీనివాసరావులా!

శేషగిరి స్టాఫ్ట్ వేర్ ఇంజనీర్‌కి ఫోన్ చేస్తే అతను భార్యని తీసుకుని హనీమూన్‌కి వెళ్లాడట. వారం రోజులు దాకా రాడట!

వారం రోజులు కంప్యూటర్ పడుకుంది. 'నా ఆశ అడియాసా' అని శేషగిరి బాధపడుతున్నాడు. ముకుందం వేరే 'ఫిగర్' వర్క్ చేసుకుంటున్నాడు.

వారం పోయాక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ వచ్చాడు. కంప్యూటర్‌లో 'వైరస్' ఉందన్నాడు.

"వైరస్సా? అదేమిటీ? మనిషికి వచ్చినట్టు కంప్యూటర్‌కి వస్తుందా?" అడిగాడు శేషగిరి.

"మీకు చెప్పలేను! వైరస్ క్లీన్ చేస్తాను" అని రోజంతా కుస్తీ పట్టాడు.

"మన ఆఫీసులో ఎవరిదో ఐరన్ లెగ్ ఉంది" అన్నాడు యుడిసి. కూర్మావతారం పెద్ద కొలంబస్ అమెరికాని కనిపెట్టినట్టుగా కనిపెట్టాననుకున్నాడు.

"నీదేనేమో" అన్నాను నేను. "రాంబాబూ! నువ్వు మధ్యలో మాట్లాడకు. నేను వచ్చాక ఎంత అభివృద్ధి, లాభాలు పెరిగాయి." పెరగడానికి వీడి కృషి బహుశా సముద్రంలో కాకి రెట్ట అంత ఉండవచ్చు అని మనస్సులో



సాక్షి

సినిమా నటు డొకాయన పత్రికా కాపీసుకి ఫోన్ చేశాడు.

నటుడు : ఎడిటర్‌గారూ! మీ రొక మంచి విలేకరిని పంపితే, ఓ హత్యకి సంబంధించిన ఉదంతం వివరంగా చెప్తాను.

ఎడిటర్ : ఇంతకీ హత్య ఎప్పుడు జరిగింది?

నటుడు : జరుగుతుంది —వచ్చే శుక్రవారం .. ఆ సంఘటనకి మీరే సాక్షిగా ఉండొచ్చుకూడా!

అనుకున్నాను.

"ఐరన్ లెగ్ లేకపోతే కొత్త కంప్యూటర్ — ఎందుకు సమస్యలు వస్తాయి?" బాంబు లాంటి ప్రశ్న వేశాననుకున్నాడు కూర్మ.

అప్పుడే శేషగిరి రావడంతో కూర్మం నోటికి తాళం పడింది. సీమని రమ్మనమని ఓ పాతిక ఉత్తరాలు కొట్టమన్నాడు. అన్నీ కొట్టాక ప్రింటర్ పని చెయ్యలేదు. 'టైప్ చేసుకున్నా బాగుండేది కదా' అని శేషగిరి తల పట్టుకున్నాడు.' నాలుగు రోజులు పోయాక ఇంజనీర్ వచ్చి ప్రింటర్ని బాగు చేశాక ముందు టైప్ చేసిన ఉత్తరాల కంప్యూటర్ కాపీలు వచ్చాయి. ఉత్తరాలు హెడ్ ఆఫీసుకి పంపితే "ఇంత లేటా? కంప్యూటర్ ఫాస్ట్ కదా!" అని హెడ్ ఆఫీసు నుండి అక్షింతలు నేరుగా వచ్చి శేషగిరి మీద పడ్డాయి.

పది రోజులు కంప్యూటర్ బాగా నడిచింది. ఆ తరువాత ఏమయిందో ఉలకడం పలకడం మానేసింది. ఇంజనీర్ వచ్చి 'హార్డ్ డిస్క్'ట — అది బాగుచేస్తానని తీసుకువెళ్లి మరునాడు వచ్చాడు. తీసుకు వచ్చాక శేషగిరి సెలవు పెట్టాడు.

అందరం కంప్యూటర్ గదిలోకి చొరబడ్డాము. సేల్స్ శర్మ తెచ్చిన గేమ్స్ ఆడదామని చూస్తే 'ఫైల్' లేదు.

"ఓరి ఇంజనీరో! ఫైల్ ఎగరగొట్టేశావురో!" అని అందరం ఘొల్లుమన్నాము.

కంప్యూటర్తో వచ్చే సమస్యలతో శేషగిరి విసిగిపోయాడు. ముకుందం అంకెలు టాలీ అవడం లేదట. 'వాడి అంకెలు బి.కామ్. చదువుతున్నప్పుడు కూడా టాలీ అయ్యేవి కాద'ని ముకుందం మేనమామ నాతో స్వయంగా ఒకసారి అన్నాడు.

నాలుగు రోజుల తర్వాత శేషగిరి వచ్చి "కంప్యూటర్ నేర్చుకోమన్నాడు మాలో ఒకరిని."

"మాకు కుదరదు. ఖాళీ లేదు" అని అందరూ తప్పించుకున్నారు– నేర్చుకుంటే పని పెరుగుతుందని. శేషగిరి రెండు రోజులు కంప్యూటర్తో ఫీట్లు చేశాడు. తప్పులు వస్తున్నాయని శేషగిరి కంప్యూటర్ జోలికి వెళ్లడం లేదు.

అంతే! గేమ్స్ లేవని మేమూ ఆపేశాం.

అక్కడితో కంప్యూటర్ కథ ఆగింది.

మా ఆఫీసులో కంప్యూటర్ శేషగిరి టేబిల్ మీద 'రాముడు మంచి బాలుడిలా' ఉంటుంది! బయట 'మాకూ కంప్యూటర్ ఉంది' అని చెప్పుకుంటాం. అలంకరణ వస్తువుగా ఉంటుంది. 'సరిగ్గా ఉపయోగించుకుంటే బాగుంటుంది కదా!' అని నేను లోపల నిట్టూరుస్తూ ఉంటాను. కాని పైకి మాట్లాడను!!

◆



## వయస్సులో పెద్దవాళ్లు


"స్త్రీలు సమావేశమైన సందర్భాల్లో, వాళ్లు నిశ్శబ్దంగా ఉండడం ఎప్పుడైనా ఎరుగుదువా?" —అడిగాడు ఓ పెద్దమనిషి మరో చిన్నమనిషిని.

చి. మ. : ఆహా! ఎరుగుదును.

పె. మ. : ఏదీ చెప్పు?

చి. మ. : ఓ సభలో అధ్యక్షురాలు —మీ అందరిలో వయస్సులో పెద్దవా ళ్లెవళ్లో ఆమె ఇప్పుడు మాట్లాడాలి —అని ప్రకటించినప్పుడు.

---



## అంతరిక్షంలో వర్క్ షాప్

ఇటీవలి కాలంలో అంతరిక్షంలోకి ఉపగ్రహ ప్రయోగాలు అధిక మైపోయాయి. కొత్త ఉపగ్రహాలు తమ తమ విధులను నిర్వర్తిస్తుండగా చాలాకాలం కింద ప్రయోగించిన ఉపగ్రహాలు వాటి వాటి నిర్దేశిత విధులను నిర్వర్తించిన తరువాత అదే పనిగా ఈ పృథ్వి చుట్టూ పరిభ్రమించడమో లేక ముక్కలు చెక్కలై అనంత విశ్వంలో కలిసిపోవడమో జరుగుతోంది. ఇదే సమయంలో అనివార్య కారణాల వలన చెడిపోయిన ఉపగ్రహాలను మరమ్మతులు చేసి తిరిగి సరిచేసేందుకు అంతరిక్షంలో తగిన సదుపాయాలు లేకపోవడంతో అంతరిక్షంలో ఒక వర్క్‌షాప్‌ను నెలకొల్పాలనే ఆలోచనలో భాగంగా ఎనిమిది అంతరిక్ష వర్క్ షాపులను ప్రయోగించడం జరిగింది. కాని ఒక్కటి కూడా విజయవంతం కాలేదు. 1986 ఫిబ్రవరి 20న రష్యా 'మిర్' అనే పేరు గల తొలి అంతరిక్ష వర్క్ షాపును అంతరిక్షంలోకి పంపించింది. ప్రస్తుతం అనంత విశ్వంలో ఇదే తొలి పూర్తిస్థాయి అంతరిక్ష వర్క్‌షాపు. ఇది భూమికి 300ల నుండి 400 కిలో మీటర్ల దూరంలో భూమధ్య రేఖ నుండి 28.5 డిగ్రీల కోణంలో ప్రతి 91 నిమిషాలకు భూమిని చుట్టివస్తోంది. ఇందులో శాస్త్రవేత్తల వసతి సౌకర్యాలు, ప్రయోగశాల విడివిడిగా ఉన్నాయి. ఈ 'మిర్' కేంద్రం యొక్క పొడవు 13.8 మీటర్లు. వెడల్పు 0.8 మీటర్లు బరువు 21 టన్నులు. ఈ ప్రయోగశాలలో ఉష్ణోగ్రత 18 నుండి 28 డిగ్రీల మధ్యన ఉండే విధంగా రూపొందించారు. భూమి నుండి ప్రయోగించిన రాకెట్లు నిలవడానికి మిర్ కేంద్రంలో ఆరు ప్రదేశాలు ఉన్నాయి. దీని ప్రత్యేకత ఏమిటంటే ఇది పూర్తిగా స్వయం చాలితం. ఇంతవరకూ అంతరిక్షంలో అధిక సమయం గడిపిన వ్యక్తి అంటే 326 రోజుల 11 గంటల 8 నిమిషాలు ఈ ప్రయోగశాలలోనే గడిపాడు. రష్యా భాషలో 'మిర్' అంటే 'శాంతి' అని. ఈ భూగోళంపైన శాంతిపూర్వక అంతరిక్ష విజ్ఞానం కోసం 'మిర్' కేంద్రం పాత్ర మహత్వ పూర్ణమైనది.

పల్లాల సుషమ (బలపాల)